## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మాజీ సైనికుల ర్యాలీ

**మాధవధార, ఆగస్టు 11 ప్రభాతవార్త**




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సైనిక్ బోర్డు ఆధ్వర్యంలో మాజీ సైనికులు నగర పౌరులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక్ బోర్డు కార్యాలయం నుంచి కేడీపీఎం హైస్కూల్, ఈస్ట్ పాయింట్ కాలనీ వరకు ర్యాలీ సాగింది. ఈ నేపథ్యంలో 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న పలువురు మాజీ సైనికులను జిల్లా సైనిక్ బోర్డు అధికారి సత్కరించారు. ఈ సత్కారాన్ని అందుకున్న వారిలో విశాఖనగరం జ్ఞానాపురానికి చెందిన వెటరన్, అడ్వకేట్ కొయ్యాన రాంబాబు ఉన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో వస్తు ప్రదర్శన

**యలమంచిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సేవ సంఘాలు తయారుచేసిన వివిధ వస్తువులను ప్రదర్శించారు. దీనిని గురువారం మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుకుమార్ వర్మ స్టాల్స్ పరిశీలిస్తూ స్వయంసేవ సంఘాలను అభినందించారు. ఈ స్టాల్స్‌లో ఎన్నో రకాలైన వివిధ వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు ఎంపిపి గోవింద్ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ టౌన్ ఎస్ఐ అమన్ రావు పట్టణ వైసిపి అధ్యక్షులు దొర మండల రూరల్ అధ్యక్షుడు మరియు కౌన్సిలర్లు మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి జైలు శిక్ష

**యలమంచిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా యలమంచిలి ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం యలమంచిలి ట్రాఫిక్ పిఎస్ లిమిట్ పరిధిలో 12 మందిని మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని గురువారం వారిని కోర్టులో హాజరుపరచగా వారిలో 6మందికి జైలు శిక్ష విధించడం జరిగిందని మిగతా ఆరుగురికి 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని అందువలన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా రోజు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పంచాయితీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం : సర్పంచ్

**డుంబ్రిగూడ, ఆగస్టు 11 ప్రభాతవార్త**



పంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మండలంలోని అరుకు పంచాయితీ సర్పంచ్ గుగ్గుడు శారద చెప్పారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులతో పంచాయతీ పరిధి గ్రామాల్లోని వీధుల్లో తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలు వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక్కడ ప్రతి శుక్రవారం వారపు సంత జరుగుతుండడంతో, సంతకు ఆనుకుని ఖాళీగా ఉన్న సంత స్థలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో దుకాణాలు నిర్మించి చదువుకున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా గత శుక్రవారం కూడా దీనిపై స్పందన కార్యక్రమంలో ఐటిడిఏపిఓకు కూడా వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 67 మంది వాలంటీర్ల భర్తీకి చర్యలు : కలెక్టర్

**పాడేరు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 67 గ్రామ వాలంటీర్ల భర్తీకి చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ 67 ఖాళీల భర్తీతో అన్ని గ్రామ సచివాలయాలకు గ్రామ వాలంటీర్లు ఉంటారని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ వాలంటీర్ల భర్తీకి ఆయా మండల అభివృద్ధి అధికారులు ఈ నెల 13వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారని, 16 నుంచి 18వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. 20వ తేదీన దరఖాస్తులు పరిశీలించి 22న సెలక్షన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుందని, ఎంపికైన అభ్యర్థులకు 23న తెలియజేసి 24న ఒక రోజు శిక్షణను ఇచ్చి 25న నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలలో గల ఖాళీలను వెల్లడించారు. జి.మాడుగుల మండలంలో 16, అడ్డతీగల మండలంలో 8, గంగవరం మండలంలో 6, పాడేరు, జి.కే. వీధి, మారేడుమిల్లి మండలాల్లలో ఐదేసి, చింతూరు మండలంలో 4, చింతపల్లి, కొయ్యూరు, వై రామవరంలలో మూడేసి, అరకు మండలంలో 2, అనంతగిరి, హుకుంపేట, కూనవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, వరరామచంద్రపురం, ఏటపాక మండ లాల్లో ఒక్కొక్కటి చొప్పున వాలంటీర్ల ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి : బీజేవైఎం

**పాడేరు, ఆగస్టు11, ప్రభాతవార్త**



అల్లూరి సీతా రామరాజు జిల్లా, హుకుంపేట మండలం గ్రామగ్రామాన ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగారాలని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు మత్స్య కొండబాబు పిలుపు నిచ్చారు. గురువారం హుకుంపేట మండలం మఠం పంచాయితీ జాకారవలస గ్రామంలో గురువారం ఇంటింటికి తిరిగి గిరిజన ప్రజలకు జాతీయ జెండాలను ఉచితంగా అందించడం జరిగింది. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగి రించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలని, వారి ప్రాణ త్యాగమే నేటి మన స్వాతంత్ర్య భారతం అన్నారు. అనంతరం దూరువీధి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆజాద్‌కా అమృత మహోత్సవం యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల సిబ్బంది, బీజేవైఎం నాయకులు మజ్జి అనిల్ కుమార్, జన్ని శివకుమార్, కొర్ర శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక వేత్త శ్రీను సిద్ధాంతి జన్మదిన వేడుకలు

**భీమిలి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీను సిద్ధాంతి 50వ జన్మదిన వేడుకలు దాకమర్రి లక్ష్మి వల్లభ నారా యణ స్వామి ఆలయ ప్రాంగణంలో గురు వారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధ్యాత్మిక రంగంలో దాకమర్రి ప్రకాష్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. శ్రీను సిద్ధాంతి వంటి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వేడుకలు దాకమర్రిలో జరపడం ఎంతో ఆనందదాయకమన్నారు. సద్గురు సమర్థ సాయి సుందర మహారాజు ఆధ్యాత్మిక ప్రవచనాన్ని భక్తులకు అందించారు. నగర సంకీర్తన, నాదస్వరం, గీతా పారాయణం, సాధు సత్పురుషులకు సత్కారం, కోలాటాలు, చెక్క భజనలు, చిడతలు, ఆధ్యాత్మిక గీతాలు భక్తి రంజని భజన కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 5000 మందికి అన్నదానం చేశారు. అనంతరం పేదలకు వృద్ధులకు కళాకారులకు భక్తులకు వస్త్రాలు పండ్లు ప్రసాదాలు ఆధ్యాత్మిక గ్రంథాలు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీను సిద్ధాంతిని, ఆధ్యాత్మిక దాకమర్రి ప్రకాశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సంకురు భుక్త ప్రకాష్, ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణనంద స్వామి, యాలాల శ్రీనివాసరావు స్వామి, ప్రకాశానంద స్వామి, పలువురు ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం పెద్ద పీట : ఎమ్మెల్యే

**పాడేరు, ఆగస్టు11, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ప్రజా సంక్షేమానికే పెద్ద పీట వేశారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం పాలమామిడి గ్రామ సచివాలయం పరిధిలోని కొక్కరాపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ గ్రామంలో 133 గడపలను సందర్శించారు. గడప గడపకూ వెళుతూ ఈ మూడేళ్లలో ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ఆరా తీశారు. ఎవరెవ్వరికి ఏయే పథకాలు వచ్చాయో వాటిని ఎలా ఉపయోగించుకున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్దిని వివరించారు. కొన్ని చోట్ల ప్రజలు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి తమ సమస్యలను చెప్పుకొన్నారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న వాటిని ఎమ్మెల్యేకి వివరించారు. వాటన్నింటిని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సావధానంగా విని కొన్నింటిని అక్కడిక్కడే పరిష్కరించారు. దీర్ఘకాలంలో పరి ష్కారం లభించేవాటికి, ఆర్థిక వ్యవహారాలతో కూడిన వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధి కారులకు ఆదేశించారు. అవ్వ తాతలతో మాట్లాడుతున్నప్పుడు వారి నుంచి ప్రభుత్వంపై వచ్చిన సానుకూలమైన స్పందన రావడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే ఆశీర్వదిస్తే ఇంతకుమించిన పాలనను చూడవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు, పాల మామిడి సర్పంచ్ రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, గెమ్మెలి సర్పంచ్ కొండబాబు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మసాడి గంగరాజు, పాంగి ఆం ద్రయ్య, కొర్రా శివ, వోలంగి గణపతి, యువజన నాయకులు లంకెల కళ్యాణ్, వైఎస్ ఆర్‌సీపీ యువజన నాయకులు చల్లంగి ప్రశాంత్, ఎంపీటీసీ పాంగి శంకరరావు, పాలమామిడి ఉపసర్పంచ్ రామస్వామి, జల్లి విజయ్‌కుమారి (సింగర్భ) తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**గొలుగొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**



గొలుగొండ మండలం పంచాయితీ పారిశుద్ధ్య కార్మకుల 18 బకాయిలు పై ఎమ్మెల్యే పెట్ల ఉమాశంర్ గణేష్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందించి 15 రోజుల్లో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని విధులకు హాజరుకావాలని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంర్ గణేష్ ఇచ్చిన హామీ మేరకు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యానియన్ (సిఐటియు) మండల జనరల్ బాడీ సమావేశం జరిపి, సభ్యుల అంగీకారంతో సమ్మెను విరమించి, రేపటి నుండి విధులకు హాజరు కావాలని, వేతనాలు చెల్లించేంత వరకు దశల వారిగా ఆందోళనలు నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కార్మికల సమ్మెకు జయప్రదంకు సహయ సహకారం అందించి వారికి సిఐటియు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా తక్షణమే కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యానియన్ (సిఐటియు) నాయకులు వై.రాజు, పి.అర్జున్, లోవరాజు, డానియేలు పాల్గొన్నారు.

## నేడు భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సమావేశం

**భీమునిపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త**

భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 2 గం.లకు భీమిలి మండల పరిషత్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఇంటింటికి మంచినీటి సరఫరా

**చింతపల్లి (నర్సీపట్నం) ఆగస్టు 11 ప్రభాతవార్త**



జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. పంచాయతీ పరిధిలోని కందులగాది గ్రామంలో గురువారం ఆమె పంచాయతీ నిధులతో 4 వీధులకు సంబంధించి 2 బోర్లు, ట్యాంక్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు మంచినీటి కొరకు కలుషిత ఊటగెడ్డ నీటిని సేవించి అనారోగ్య సమస్యలతో బాధపడేవారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతీ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చిట్టిబాబు, ముత్త శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధనం

**చింతపల్లి (నర్సీపట్నం) ఆగస్టు 11ప్రభాతవార్త**



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధనం ప్రతీకగా నిలుస్తుందని ఎస్ఐ షరీఫ్ మహమ్మద్ అలీ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా గురువారం సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అరుణ్ కుమార్‌తో కలసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ యొక్క రక్షణ కోసమే తమ శాఖ అహర్నిశలు శ్రమించి పాటు పడుతుందని ఆయన వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు సోదర భావంతో మెలగాలని, ర్యాగింగ్‌కు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా విద్యార్థులతో కలిసి జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి 500ల జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిఆర్పిఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఖలీల్, టి.అనిల్ కుమార్, జవాన్లు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం.. సంప్రోక్షణ కార్యక్రమం

**మాడుగుల ఆగస్టు 11 ప్రభాతవార్త**



మాడుగుల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తం భానికి గురువారం సంప్రోక్షణ, హోమాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విశాఖకు చెందిన ప్రముఖ న్యాయ వాది కూర్మ అప్పలరాజు కుటుంబ సభ్యులు ఈ ధ్వజ స్తంభానికి 225 కేజీలు ఇత్తడి సమకూర్చడంతో పాటు తగిన ఆర్థిక సహకారం కూడా అందించడంతో గురువారం ఇత్తడి తొడుగుతో గల ధ్వజస్తంభానికి సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో హోమాధి కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అనేక మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ధ్వజస్తంభం ఏర్పాటుకు సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చయిందని ఆలయ కమిటీ తెలిపింది. ఇందుకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## టూరిజం శాఖ రోడ్‌షో

**విశాఖపట్నం, ఆగస్టు 11 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ నుంచి టూరిజం కోసం వచ్చేవారిని పెంచే లక్ష్యంతో కర్నాటకలోని పర్యాటక ప్రదేశాలు, హోటళ్లు, రిసార్ట్‌లు ప్రమోట్ చేయడానికి కర్నాటక ప్రభుత్వ పర్యాటక శాఖ, కర్నాటక టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో కలిసి నగరంలో రోడ్‌షో నిర్వహించింది. ఈ రోడ్‌షోలో కర్ణాటకలోని పురాతన కళారూపమైన పూజకుణిత ప్రదర్శిన నిర్వహించారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ డైరెక్టర్ టి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ ప్రదేశాలు, వన్యప్రాణులు ప్రకృతి వంటి ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిన పర్యాటక ఆకర్షణ యొక్క ఉత్తేజకరమైన పోర్ట్ ఫోలియోకు కర్ణాటక నిలయంగా ఉందన్నారు.

## జగనన్న విద్యా దీవెన చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తంశెట్టి

**7వపేజీ తరువాయి**

ఏప్రోచ్ రోడ్డు నిర్మాణంచేపడతామని, నూతన గదులకు నూతన వసతులు ఏర్పాటు చేసి త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ మంజుల, మండల యంఆర్వో, సాంఘీక సంక్షేమ అధికారులు, కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు ఆయ పదవుల్లో ఉన్నవారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 54వ వార్డులో కె కె రాజు, జీవిఎంసీ కమిషనర్ లక్ష్మీశ పర్యటన

**7వపేజీ తరువాయి**

అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సిఎంహెచ్ఓ శాస్త్రి, జోన్-5 కమిషనర్ ఆర్ జి వి కృష్ణ చిరంజీవి, అచ్యుతరావు, రాము, ప్రసాద్, దేముడు, పైడి రాజు, నాగరాజు, నరసింగ్, ఎఎంహెచ్ఓ రాజేశ్, ఈఈ శ్రీనివాస్, పారిశుద్ధ్యం కార్మికులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసిన కె కె రాజు

**7వపేజీ తరువాయి**

కోసం అనేక రకాల పథకాల ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను చురగొంటున్నారని అన్నారు. త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున సీతంరాజు సుధాకర్ ని పార్టీ ప్రకటించడం శుభపరిణామం అని ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటూమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకరరావు, సీనియర్ నాయకులు, భరణికాని రామరావు, పేడాడ రమణకుమారి, కాశీ విశ్వనాథం కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు పార్టీ నాయకులు పలువురు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేయాలి

**7వపేజీ తరువాయి**

అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా సమాచార శాఖ. రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రతి ఒక్కరూ తిలకించడం ద్వారా భారత దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విడిపించేందుకు కృషి చేసిన ఎందరో దేశ భక్తులను గుర్తు చేసుకోవచ్చన్నారు. బ్రిటీష్ వారితో పోరాడి, భావితరాల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సిద్ధింపజేశారని, వారి ఆశయాల స్ఫూర్తితో యువత దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన త్యాగధనులను నేటి యువత స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను ఈ తరం వారికి తెలియజేసేందుకు వారి ఫోటోలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఈ రోజు నుంచి 25వ తేదీ వరకూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా ఫోటో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమర యోధుల ఫోటోలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. రవికుమార్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎ.అప్పలరాజు, సమాచారశాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఈనెల 13 నుంచి 15 వరకు కట్టాలి

**7వపేజీ తరువాయి**

మహోత్సవంలో భాగంగా నిర్వహణ హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది అందులో భాగాంగా భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు విద్యార్ధులకు జాతీయ జెండా పంపిణీ చేయడం జరిగింది.

## ప్రజా ఆమోదంతోనే...గ్రావెల్, రఫ్ స్టోన్ తవ్వకాలు చేపడతాం

**7వపేజీ తరువాయి**

గ్రావెల్ త్రవ్వకాల కోసం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనింగ్ ఓనర్ రామరాజు మాట్లాడుతూ, తుర్లవాడ గ్రామంలో గ్రావెల్, రఫ్‌స్టోన్ త్రవ్వకాలు ప్రభుత్వ నియమ, నిబంధనలు, పర్యావరణానికి ఎటువంటి ముప్పు లేకుండా జరుపుతామని, ఈ వ్యాపారంలో తనకు ఎంతో అనుభవం వుందని వివరించారు. ఎక్కువ గ్రావెల్ త్రవ్వకాలు జరిపినా ప్రజలందరీ ఆమోదం ప్రకారం నడుచుకుంటామని, ఎక్కడ కూడా ప్రజల వద్ద నుంచి వ్యతిరేకత చూడలేదని చెప్పారు. తుర్లవాడ గ్రావెల్ త్రవ్వకాలకు సంబంధించి మైనింగ్ ప్లాను, ఇతర 20 కమిటీల చేత అనుమతులు పొందామని పేర్కొన్నారు. గ్రావెల్ త్రవ్వకాల ద్వారా గ్రామంలో పర్యావరణ పరిస్థితులు క్షీణిస్తాయని ఎవరూ అపోహలు పడవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకొని ప్రజలెవ్వరికీ ఇబ్బందులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపడుతామన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో తమ వంతు సహాయం అందిస్తామని రామరాజు పేర్కొన్నారు.

## రానున్న ఎన్నికల్లో చంద్రబాబు, లోకేష్‌ల ఓటమి అనివార్యం

**7వపేజీ తరువాయి**

పోటీచేయటం కూడా అంతే అనివార్యం అంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యాలకు ఆయన ఈ విధంగా స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీని కలసిన సందర్భంగా టీడీపీ అనుకూల మీడియా, ఆ పార్టీ నాయకులు స్పందించిన తీరుపై గురువారం ఆయన ప్రతిస్పందించారు. గుజరాత్ సీఎంగా పుష్కరకాలం చేసి, మూడోసారి కూడా నేనే దేశ ప్రధానిగా ఎన్నికవుతానన్న భరోసాకు కారణం దేశంలోని స్వయం ప్రకటిత సీనియర్ మోస్ట్ నాయకుడైన చంద్రబాబు అని ప్రధాని అన్నట్లు, ఎన్డీఓ ప్రభుత్వంలో బాబు లేకపోవడం తీరని లోటని ఢిల్లీలో బాబుతో మోదీ అన్నారని పచ్చకుల మీడియా ఉవాచ అని వివరించారు. మీరే ప్రభుత్వంలో ఉండుంటే చైనాతో గొడవ, ద్రవ్యోల్బణం, దేశ ఆర్థికస్థితి, శ్రీలంకలో సంక్షోభం రాకపోను, గేట్స్‌కు కంప్యూటర్ కోర్సు, అమరావతి నిర్మాణం అన్నీ మీకే సాధ్యం చంద్రబాబుజీ అని మోదీ చెప్పినట్లు టీడీపీ ప్రచారంపై వ్యంగ్యంగా స్పందించారు.

## రక్తదాతలు చెయ్యండి .. ప్రాణదాతలు కండి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

**ఆరిలోవ, ఆగస్టు 11, ప్రభాతవార్త**



రక్తదానం చేసి పలువురు ప్రాణాలను నిలబెట్టాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు గురువారం ఆరిలోవ చినగదిలిహెల్త్ సెంటర్‌లో ఉన్న యూనిక్ హాస్పటల్స్ వారి ఆధ్వర్యంలో చ త్రపతి శివాజీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ నేడు బ్లడ్ బా ్యంకులలో రక్త నిల్వలు తగ్గిపోతున్నాయని, రక్త నిల్వలు పెంచవల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కరోనా లాంటి విపత్తులలో బ్లడ్ బ్యాంకులలో రక్తం నిలువలేక ఎంత మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనిక్ హాస్పటల్స్, చత్రపతిశివాజీ వాలంటరీ బ్లడ్ బ్యాంకు వారని మేయర్ అభినంధించారు.

## యుజిడి మ్యాన్ హోల్ నుంచి దుర్వాసన వ్యాప్తిస్తుండడంతో వైకాపా నాయకులు పరిశీలించారు.

**అల్లిపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త**



26వ వార్డు రామకృష్ణా నగర్, రామలింగేశ్వర దేవస్థానం ప్రక్క రోడ్డులో యు జి డి మ్యాన్ హోల్ నుంచి వారం రోజులుగా మురుగునీరు పొంగి దుర్వాసన వ్యాప్తిస్తుండడంతో స్థానికులు,రోడ్డున వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్న విషయం స్థానికులు ఫిర్యాదు చేయడంతో వార్డు వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులతో కలిసి పరిశీలించారు. వెంటనే అక్కడ నుండి ఫోన్లో కె కె రాజు, యుజిడి మెయింటెనెన్స్ ఏ ఇ రమీమ్ కి ఫిర్యాదు చేయుట జరిగింది. ఒక్క రోజులో సమస్య పరిష్కరిస్తామని ఏ ఇ చెప్పడం జరిగినది ఏ సమస్యకూడా పరిష్కరించకపోతే ప్రోటోకాల్ ఎందుకని స్థానికులు ప్రశ్నించారు. ఈ పరిశీలనలో వైకాపా నాయకులు కె శేషు, పాండవ ఈశ్వరరావు, పి రామకృష్ణ, స్థానికులు గోవిందరాజులు నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

కశింకోట ఆగష్టు 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో శ్రీకష్ణాష్టమి వేడుకలలో భాగంగా గురువారం స్థానిక కోనేరు గట్టు వద్ద గల శ్రీకృష్ణుని ఆలయంలో శ్రీయశోదకృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఉదయం కశింకోటలోని గల పుర వీధుల గూండా శ్రీకృష్ణుని విగ్రహం సన్నాయి మేళాలు, తోడపెద్దు సేవతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రిషించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 11 నుంచి 19 వరకు నవరాత్రులలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తమని నిర్వామకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీయశోదకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కశింకోటలో లేగదూడల ప్రదర్శన

కశింకోట, ఆగష్టు 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పశు సంవర్ధక శాఖ గణిభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో గురువారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమం, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మీగున్నయ్య నాయుడు ప్రారంభించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తతీయ బహుముతులకు లేగదూడలను ఎంపిక చేసారు. పుంగనూరుకు చెందిన పేరకు ఆనంద్ దూడకు ప్రధమ బహుమతి, గళ్ళ శివకొండలరావు దూడకు ద్వితీయ బహుమతి, పెంటకోట సన్యాసిరావుకు చెందిన జెర్సీ దూడకు తృతీయ బహుమతి లభించాయి. ఈ బహుమతులు కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, డిఎల్‌డిఏ ఛైర్మన్ గాదు వెంకటప్పుదు చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. 33 మంది రైతులకు కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని, డిహెచ్‌ఏ బి.ప్రసాదరావు చేతుల మీదుగా ప్రోత్సాహ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కశింకోట పశువైద్యురాలు ఆల్ఫేన్సా జార్జ్, ఈఓ డాక్టరు రామ్మోహనరావు, వైస్ఎంపీపీ పెంటకోట జ్యోతి, అనకాపల్లి ఏడి డాక్టరు సౌజన్య, డాక్టరు చైతన్యమణి తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్‌లో ఆర్‌ఈసీఎస్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

కశింకోట, ఆగష్టు 11, ప్రభాతవార్త

కశింకోట రాజీవ్‌గాంధీ పాలిటెక్నిక్ ఆర్‌ఈసీయస్ పాలిటెక్నిక్ విద్యార్దులు ఏపి ఈసెట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని కాలెజి ప్రిన్స్‌పాల్ కె.శివ తెలిపారు. ఈఈఈ బ్రాంచ్ నందు పిచ్చుక దీప్తి101వ ర్యాంకు, చల్లా వరుణ్ 135వ ర్యాంకు, సివిల్ బ్రాంచ్ నుండుడి, భాను ప్రసాద్ 124 ర్యాంకు, సింహాద్రి లలితాసాగర్ 557వ ర్యాంకు, ఈసిఈ బ్రాంచ్‌లో బిఎం వర్షిక, 435వ ర్యాంకు, మెకానికల్ బ్రాంచ్‌లో ఎస్ఎన్ సుబ్రమణ్యం 209వ ర్యాంకు, ఎస్.మౌళి 263వ ర్యాంకు సాధించారని ప్రిన్స్‌పాల్ శివ తెలిపారు. విద్యార్ధులను కాలెజి కరస్పాండెంటు ఎంవి రామకృష్ణంరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ హెడ్ ఎస్.గణేష్, ఈఈఈ హెడ్ పి.రమణకుమార్, కార్యాలయ సూపరిండెంటు కె.శివరాం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచితంగా త్రివర్ణ పతాకాల పంపిణీ

పాడేరు, ఆగస్టు10, ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఆగస్టు 15వతేదీన ప్రతీ ఇంటిపై భారతీయ జాతీయ జెండా త్రివర్ణ పతకం ఎగురవేయాలని అలాగే సెల్‌ఫోన్‌లలో ప్రొఫైల్ లో జాతీయజెండాను ఉంచాలని పిలుపు నివ్వడంతో భారతీయుల నుంచి మంచి స్పందనే లభిస్తుంది. ప్రతీ ఒక్క సెల్ ఫోన్‌లలో త్రివర్ణపతాకం ప్రొఫైల్‌గా పెడుతున్నారు. అలాగే స్వతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీఇంటిపైత్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధాని పిలుపుతో ప్రజలు తమ తమ ఇళ్లపై త్రివర్ణ పతకాన్ని ఎగురవేయడానికి సిద్ధం అవుతున్నారు. ఇదిలా ఉండగా సిఆర్‌పిఎఫ్ చెందిన పోలీసులు బుధవారం పాడేరు పట్టణంలో భారత జాతీయజెండా త్రివర్ణపతాకాలను ఉచితంగా పంపిణీ చేసారు. ద్వీఛక్రవాహనదారులకు, జీపులు, కార్లకు, అలాగే పట్టణంలో ఉన్న పలుదుకాణాలకు, షాపులకు సిఆర్‌పిఎఫ్ బలగాలు జాతీయ జెండాను పంపిణీ చేసారు. సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఉచితంగా పంపిణీ చేస్తున్న జాతీయ జెండాలను తీసుకోవడానికి పట్టణంలో ఉన్న యువత ఎగబడ్డారు. సిఆర్‌పిఎఫ్ బలగాలు జెండాలు పంపిణీకి అనూస్య స్పందన వచ్చింది.

# పాడేరులో జిల్లా స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ

పాడేరు, ఆగస్టు10, ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో పాడేరు పిఎంఆర్‌సి భవనంలో తొమ్మిది రోజులపాటు పరిశీలన ఉపాధ్యాయని పాఠ్యాంశాల బోధన విద్యార్ధుల అవగాహన కోసం శిక్షణా తరగతులు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రమేష్ ముఖ్యఅతిధిగా హాజరైప్రారంభించారు. అజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీ ఇంటిపైజాతీయజెండాను అఎగురవేసిదేశభక్తిని పెంపొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఎస్.త్రినాధరావు, ఆర్.బాబ్జీ, హెచ్ఎంలు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ధర్నా

పాడేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల పిఎఫ్, జిఐఎస్, ఎపిజిఎల్ఐ తుది చెల్లింపులు పాక్షిక ఉపసంహరణ బిల్లులు మంజూరులో తీవ్ర జాప్యం విచారణ కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖజానా కార్యాలయాలు వద్ద ధర్నాకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు నివ్వడంతో బుధవారం అల్లూరి జిల్లా పాడేరు సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద అల్లూరిజిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నాఅనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ట్రెజరీ అధికారులకు అందజేసారు. రాష్ట్రఉపాధ్యాయ సంఘం అల్లూరిజిల్లా ప్రతినిధులు గిడ్డి వరలక్ష్మి, డి.కొండలరావు, ఎస్.కోటేశ్వరరావు, ఎం.వీరాజు, ఆర్.గణేశ్వరరావు, ఎల్.అనీల్‌కుమార్, లక్ష్మి పాల్గొన్నారు.

# పాడేరు పట్టణంలో విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

## జాతీయ నినాదాంతో హోరెత్తిన పాడేరు పట్టణం -ప్రజలకు ఉచితంగా త్రివర్ణ పతకాల పంపిణీ

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త




75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురష్కరించుకొని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ రావు, రంజిత్ ఆధ్వర్యంలో సెయింటెన్స్ కాన్వెంట్ పాఠశాల విద్యార్థులతో పాడేరు పట్టణంలో హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రతీ ఒక్క విద్యార్ధి మువ్వన్నెలజాతీయ జెండాను పట్టుకొని జాతీయ వాదంతో కూడిన నినాదాలు చేస్తూ పాడేరు పట్టణం అంతా ర్యాలీ నిర్వహించారు. పాడేరు పోలీసులు విద్యార్ధులతో నిర్వహించిన భారీ ర్యాలీతో పాడేరు పట్టణం హోరెత్తిపోయింది. పట్టణంలో త్రివర్ణ పతకాలతో భారీ ర్యాలీ చేస్తూ పట్టణంలో ఉన్న ప్రజలకు జాతీయ జెండాను ఉచితంగా పంపిణీ చేసారు. పోలీసులు నిర్వహించిన ఈ ర్యాలీకి మంచి స్పందన లభించింది. ప్రతీ ఇంటిపైత్రివర్ణ పతకాం ఎగురవేయాలని పోలీసులు పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీలో పాడేరు స్టేషన్ పోలీసులు, సెయింటెన్స్ కాన్వెంట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు వందలాదిగా పాల్గొన్నారు.

# బాలికలకు దిశ యాప్ పట్ల అవగాహన

నక్కపల్లి. ఆగష్టు 11 ప్రభాతవార్త




అనకాపల్లి శ్రీగౌరీ గ్రంధాలయంలో నాంది ఫౌండేషన్ గ్రూపు అనకాపల్లి జిల్లాలో గల 8మండలాల్లో పదవతరగతి మొదటిర్యాంకులో ఉత్తీర్ణులైన 40 మంది బాలికలను ఎంపిక చేసి ఫెసిలిటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నాంది ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎల్‌జ్యోతి తెలియజేశారు. ముఖ్యఅతిథిగా అనకా పల్లి దిశ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విదులు నిర్వహిస్తున్న రాములమ్మను ఆహ్వానించినట్టు తెలిపారు. బాలికలకు దిశయాప్ వినియోగం అలాగే ఉపయోగం పోక్సో చట్టాలు, నిర్భయచట్టం పట్ల రాములమ్మ విపులంగా వివరించడం జరిగిందన్నారు. 40 మంది 10వ తరగతి బాలికలకు 25 మంది కమ్యూనిటీ ఆసోసియేట్సు కు మెమెంటోలతో సత్కరించినట్టు ప్రోగ్రాం ఆఫీసర్ ఎల్‌జ్యోతి ఈ సంధర్భంగా తెలియజేశారు.

# హర్ షర్ తిరంగా కార్యక్రమం

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 11 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో బుధవారం హర్‌షర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హెరిటేజ వాక్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకఅధికారి లచ్చన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, సర్పంచ్ పిసోమన్నదొర, ఎంపీటీసి, ఉపసర్పంచ్, పంచాయితీ సెక్రటరీ మూర్తి, సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్, వాలంటీర్సు విద్యార్దులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో మండలప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులకు అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ప్రయారిటీ బిల్డింగ్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. జగనన్న కోలనీలను సందర్శించారు.

# ఐటిడిఏ పిఒ గోపాలకృష్ణ టిడిపి కోవర్ట్‌గా చంద్రబాబు ఏజెంట్

## పిఒను తక్షణమే బదిలీ చేయాలంటూ గిరిజన పక్షపాతి వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేస్తా -ఆదివాసీలను అగౌరపరుస్తున్న పిఒ -అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ప్రాజెక్టు అధికారి -పిఒ జల్సాకోసం ఖరీదైన వాహనం కొనుగోలు -గోశాల నిర్మించి ప్రత్యేక బోరు నిర్మాణం -సొంత ప్రయోజనాలు.. సొంత లాభంతో పాలన..?

పాడేరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆదివాసీ విద్యార్ధి, ఉద్యోగ, రాజకీయ సంఘాలపైఅనుచితంగా ప్రవర్తిస్తూ.. తెలుగుదేశం పార్టీ కోవర్ట్‌గా చంద్రబాబు ఏజెంట్‌గా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి ఐఎఎస్‌ను తక్షణమే బదిలీ చేయాలని గిరిజన పక్షపాతి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్టు వైసిపి అరకు పార్లమెంట్ విద్యార్ధి విభాగం అధ్యక్షులు తెడబారికి సురేష్‌కుమార్ స్పష్టం చేసారు. గురువారం పాడేరు ఐటిడిఎ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సురేష్‌కుమార్ పిఒ గోపాలకృష్ణపై తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా గోపాలకృష్ణ రోణంకి ఐఎఎస్ బాధ్యతలు స్వీకరించినప్పుడు నుంచి ఒంటెత్తు పోకడలు అనుసరిస్తూ సొంత ప్రయోజనాలు సొంత లాభంతో పరిపాలనను గాలికొదిలేసి వివాదాలతో ఎంతో ఖ్యాతి ఉన్న పాడేరు ఐటిడిఎను భ్రష్టు పట్టిస్తున్నారని సురేష్‌కుమార్ ఆవేధన వ్యక్తం చేసారు. ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ తెలుగుదేశం పార్టీ కోవర్ట్‌గా చంద్రబాబు ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని సురేష్‌కుమార్ ఆరోపించారు. ఆదివాసీసమాజం పట్ల అవగాహన లేకుండా ప్రజాప్రతినిధులంటే గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. పాడేరు ఐటిడిఎ పిఒలంటే ఐఎఎస్‌లంటే ఆదివాసీ ప్రజలు దేవుడుగా చూస్తారని అలాంటి ఆదివాసీలు పిఒను కలవడానికి వస్తే వారిని చులకనగా చూడటం వారి అగౌరపరచడం చేస్తున్నారని సురేష్‌కుమార్ ఆరోపించారు. సిఆర్‌టి మహిళ అనారోగ్యం కారణంగా ఉన్నానని వేరే చోటికి బదిలీ చేయాలని పిఒను కోరితే ఉద్యోగం చేయకపోతే చచ్చిపో అంటూ దురుసుగా ఆ మహిళపై ప్రవర్తించి మహిళలను కించపరిచారని ఆదివాసీలపై ఇలా వ్యవహరించే అధికారం ఎవరిచ్చారని సురేష్‌కుమార్ ప్రశ్నించారు. గిరిజనులకు మంచిసేవలుచేయాలని సిఎం జగన్ ఐటిడిఎ పిఒగా నియమిస్తే ప్రజా స్వామ్యాన్ని కూపీ చేసే విధంగా గిరిజనులను అవమానిస్తూ ఉన్నారని సురేష్‌కుమార్ తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఈనెల 9వ తేదీన పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగిందని ఆ వేడుకలకు ఎస్టీ కమీషన్ సభ్యులకు పిఒ ఆహ్వానించకుండా సాక్షాత్తు సిఎం వైఎస్ జగన్ నియమించే కమీషన్ సభ్యులను పిఒ అగౌరపరిచారని సురేష్‌కుమార్ తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా నిర్వహించే అధికారిక కార్యక్రమాలను సహితం పిఒ జోబులో సొమ్ముతో నిర్వహించే స్వంత వ్యవహారంలా వ్యవహరిస్తూ తన అహంకారాన్ని ఆదివాసీ ప్రజలపైచూపుతున్నారని వైసిపి విద్యార్ధి విభాగం అరకు జిల్లా అధ్యక్షులు తెడబారికి సురేష్‌కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అటెండర్ నుంచి అధికారుల వరకూ ఏస్థాయిలో ఉన్నా ఆదివాసీలంటేచులకన భావంతో ఇష్టాను సారంగా నోటికి వచ్చిన దుర్భాషలాడటం పిఒకు పరిపాటిగా మారిపోయిందన్నారు. ఐటిడిఎ సొమ్ముతో వ్యక్తి గత సోకులు చేసుకుంటూ సినిమా ఫక్కీలా తాను ఉండే బంగ్లాను సుమారు 10లక్షల రూపాయల వ్యయంతో గోశాల నిర్మించుకున్నారని అంతేకాకుండా గోశాల కోసం ప్రత్యేకంగా బోరును సైతం నిర్మాంచారన్నారు. పిఒ బంగ్లాలో తాను విహరించడానికి ఖరీదైనవాహనాన్ని ఐటిడిఎ సొమ్ముతో కొనుగోలు చేసి అధికార దుర్వినియోగానికి పిఒ పాల్పడ్డారని ఐటిడిఎ పిఒకు రెండు వాహనాలు ఉండగా జల్సా కోసం ఖరీదైన వాహనాన్ని కొనుగోలు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సురేష్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో ఐటిడిఎ పిఒలుగా పనిచేసినఐఎఎస్ అధికారులు ఆదివాసీల పక్షాన చాలా విశాల దృక్పధంతో వ్యవహరించే వారిని పిఒ అంటే ఆదివాసీ ప్రజలు దేవుడులా చూస్తారని ఈ పిఒ మాత్రం ఐటిడిఎను భ్రష్టుపట్టించారని సురేష్‌కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గిరిజనసంక్షేమాన్ని గాలికొదిలేసి పిఒ వ్యవహరిస్తున్న శైలీపై రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేయనున్నామని ఇటువంటి పిఒను తక్షణమే బదిలీ చేసి ఆదివాసీల పట్ల గౌరవంగా వ్యవహరించే ఐఎఎస్ అధికారి పిఒను నియమించాలని వైసిపి విద్యార్ధి విభాగం అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు తెడబారికి సురేష్‌కుమార్ విజ్ఞాప్తి చేసారు. ఉపాధ్యాయుని వృత్తి నుంచి వచ్చిన పిఒ గోపాలకృష్ణ గిరిజనసంక్షేమానికి కృషిచేయటంలేదని జల్సాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలే యువతకు స్ఫూర్తి

## యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ కాంపెయిన్ ముగింపులో ఎంపిడిఓ

కొయ్యూరు, ఆగస్టు11, ప్రభాతవార్త




దేశస్వాతంత్ర్యసమరయోధుల నిజజీవితగాధలను నేటియువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపిడిఓ మేరీరోజ్ కోరారు. భారతయువజన వ్యవహారాలు మరియు క్రీడలమంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్ర సంగతన్ మరియు లిఫ్ట్‌రూరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ్ హర్‌ఘర్‌తిరంగలో భాగంగా గురువారం మండలకేంద్రంలో రాజేంద్రపాలెం, కొయ్యూరు యువతతో మండలపరిషత్ కార్యాలయం నుండి అల్లూరిసీతారామరాజు స్మారకమందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపిడిఓ మాట్లాడుతూ–దేశనాయకులను ఆదర్శంగా తీసుకోవడంద్వారా యువత జీవితం సన్మార్గంలో నడుస్తుందని అభిప్రాయపడ్డారు. నెహ్రూయువకేంద్ర జిల్లా అధికారి జి.మహేశ్వరావు మాట్లాడుతూ–ఈ ఆగస్టు15లోపు యువత ప్రతిఇంటిలో మువ్వన్నెల జాతీయజెండా ఎగురవేసేలా శ్రద్ధవహించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్పోర్ట్స్ కన్వీనర్ కుప్పానాగేశ్వరావు, నెహ్రూయువకేంద్ర వాలంటీర్లు కె.లింగమూర్తి, కె.సత్యసాయి, పలుపాఠశాలల విద్యార్ధులు, యువత, లిఫ్ట్ ఎన్‌జిఒ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిపై పౌరులు ఆసక్తి పెంచుకోవాలి

## ప్రతీ ఇంటిలో జాతీయ జెండా ఎగరాలి -మర్రివాడలో ర్యాలీ

కొయ్యూరు, ఆగస్టు11, ప్రభాతవార్త



దేశభక్తిపై ప్రతీపౌరుడు ఆసక్తి పెంచుకున్నాడు దేశంలో అరాచకాలు, అల్లర్లు యాధృచ్ఛికంగానే తగ్గుముఖం పడతా యంటూ పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలోని 33 పంచాయితీల్లో స్థానిక గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్ల నేతృత్వంలో ఈ ఆగస్టు15 స్వాతంత్ర్యదినం రోజున ప్రతీఇంటిలో జాతీయజెండా ఎగురవేయడానికి సాగుతున్న సన్నాహాల్లో భాగంగా మండలంలోని ప్రతిపంచాయితీలో స్థానిక గ్రామసచివాలయ సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులోభాగంగా గురువారం మండలంలోని మర్రివాడలో సర్పంచ్ మాదలసత్యవతి, పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్‌కుమార్, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్యసిబ్బంది, విద్యార్ధులతో కలిసి ప్రత్యేకర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని ప్రతీఒక్కరూ పెంపొందించుకోవాలని నినాదాలు చేసారు. కార్యక్రమంలో వెల్ఫేర్‌అసిస్టెంటు కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంటు, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలకు సేకరించిన భూమిలో పూర్తిస్థాయి నష్ట పరిహారం చెల్లించాలి

మాకవరపాలెం ఆగష్టు 11 ప్రభాతవార్త



మెడికల్ కళాశాల ఏర్పాటుకు సేకరించిన భూమిలో వ్యవసాయ భోరు మోటారు సంబందించి నష్ట పరిహారం ఇవ్వలేదని మహిళా రైతు సబ్బవరపు గంగతల్లి తహశీల్దార్‌కు ఫిర్యాధు చేసారు. ఈమేరకు గురువారం మండలంలోని బీమబోయినపాలెం గ్రామానికి చెందిన రైతు గంగతల్లి వ్యవసాయ బోరుబావి నష్టపరిహారం కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా మహిళా రైతు తరుపు బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ రైతు నష్టపరిహారం విషయమై తెలియజేసారు. బి.బి.పాలెం రెవిన్యూ పరిదిలో 134-7లో సబ్బవరపు గంగతల్లి భర్త అప్పలనాయుడుకు ఎ2.55 సెంట్లు భూమి ఉందన్నారు. ఇటీవల మెడికల్ కళాశాల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం ఈభూమిని సేకరించడం జరిగిందన్నారు. రైతుకు చెందిన భూమితోపాటు భూమిలో వేసిన వ్యవసాయ బోరు మోటారుకు నష్టపరిహారం ఇస్తామని అధికారులు చెప్పినట్లు సర్పంచ్ తెలియజేసారు. భూమికి నష్టపరిహారం ఇచ్చారని ఇదే భూమిలో అధికారులు నమోదుచేసిన బోరుబావి మోటారుకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం భూసేకరణతో సెంటుభూమి లేకుండా నష్టపోయిన గంగతల్లికి మిగిలిన నష్టపరిహారం ఇప్పించి రైతుకు న్యాయం చేయాలని తహశీల్దార్ ప్రసాద్‌రావును నందకిషోర్ కోరారు.

# చోడవరంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమం

చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త



స్థానిక చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షుడు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతులు మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ జ్యోతుల రమేష్, మడక అన్నపూర్ణ, శిల్పి చిన్న, ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి, డాక్టర్ పి.జగదీశ్వరరావు, డీక్టర్ వైదేహి, డాక్టర్ వినయ్, డాక్టర్ సరోజ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ స్మృతి, డాక్టర్ శ్రీనివాస్, మరియు ఆసుపత్రి సిబ్బంది వైసీపీ నాయకులు పతివాడ అప్పారావు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నెహ్రూబాబు, రాష్ట్ర హిస్టరీ డైరెక్టర్ జగ్గారావు, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు దుర్మరణం

చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త



చోడవరం మండలం దుడ్డిపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సబ్బవరం మండలం చిన్నయాత పాలెం నుంచి సరగడం సుఖేష్ రామ్ అతని తల్లి సత్యవతి బైక్‌పై మునగపాక వెళ్తుండగా దుడ్డు పాలెం జంక్షన్ వద్ద ఇసుక లోడు చేసుకునేందుకు వెళ్తున్న తల్లి కుమారుడులను దుడ్డు పాలెం జంక్షన్ వద్ద రాంగ్ రూట్‌లో వస్తున్న లారీ గుద్దడంతో అక్కడికక్కడే ఇద్దరూ దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ విభూషణరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హెచ్‌సీ సత్యనారాయణ బండారు ప్రసాద్ పాల్గొన్నారు.

# అడ్డూరు గడపగడపకు విశేష స్పందన

చోడవరం, ఆగస్టు 11, ప్రభాతవార్త



గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఏ విధమైన సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసు కునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా విప్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను వివరించారు. మంచి స్పందన రావడంతో మరింత ఉత్సాహంతో గ్రామమంతా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వున్నా నా దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యను పరిష్కార దిశగా తీసుకువెళ్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసీసీ సీనియర్ నాయకులు సరగడం సిమ్మినాయుడు ఎంపీపీ గాడి కాసులమ్మ, గాంధీ గ్రామ సర్పంచ్ గాడి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ ప్రస్తుతం కోఆపరేటివ్ ప్రెసిడెంట్ బొడ్డేడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# బైకు ర్యాలీని ప్రారంభించిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్

గాజువాక, ఆగస్టు11, ప్రభాతవార్త



అమృత మహోత్సవాలు సందర్భంగా గాజువాక నియోజకవర్గ కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శ్రీనగర్ బస్టాప్ నుండి పాత గాజువాక షీలానగర్ బీదుగా సిటీ పార్టీ కార్యాలయం వరుకు బైక్ ర్యాలీ జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగా నినాదాలు చేస్తూ కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహరావు పాల్గొని జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. బిజెపి జాతీయ యువ మోర్చా ఉపాధ్యక్షులు అభినయ్ ప్రకాశ్ సింగ్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్, బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, జాతీయ కార్యదర్శి వంశీయాదవ్, జిల్లా అధ్యక్షులు అశోక్, నాయకులు సిరసపల్లి నూకరాజు, బొండా యల్లాజీరావు, గూటూరు శంకరరావు, రోహిణి, పద్మ, పుష్పలత, శ్రీదేవి, భువనేశ్వరి, నాగేశ్వరరావు పిల్లై తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఆర్ కళాశాలలో జగనన్న విద్యాదీవెన

గాజువాక, ఆగష్టు11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యార్దులకు అందిస్తున్న జగనన్న విద్యా దీవెన పథకంలో భాగంగా ఎంవీఆర్ కళాశాలలో బీసీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ఈపథకం ద్వారా పేద విద్యార్దులకు చాలా మేలు చేకూరుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఈ పథకం ద్వారా గాజువాకలో 9742మంది విద్యార్దులకు లబ్ది కలగడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్పొరేటర్ ఉరుకూటి చందు మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఎంతో మంది విద్యార్దులు లబ్ధి పొంది ఉన్నత విద్యను చదువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఈశ్వరరాజు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల విద్యార్దులు పాల్గొన్నారు.

# ఆజాద్ కా అమృత్ మహోత్సవం ర్యాలీ

గాజువాక, ఆగష్టు11, ప్రభాతవార్త

ఆజాదికా అమృత మహోత్సవం సందర్భంగా గురువారం 68వ వార్డు అక్కిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్దులు 30అడుగుల త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు గుడివాడ అనూష లతీష్, జెడ్సీ సింహాచలం, పాఠశాల సిబ్బంది, నాయకులు సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

